RNI.No. TELTEL/2010/32434

అక్షరతేజం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 332 | శుక్రవారం 13 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే..

హాలీవుడ్ వచ్చినట్లే

- తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పా
- తెలంగాణకు ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలు
- తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ
- సీఎం రేవంత్‌రెడ్డి

నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.

ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నా మని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు.

తప్పుడు విదేశాంగ

విధానం వల్లే ఎల్పీజీ కొరత..

- పార్లమెంటు ఆవరణలో రాహుల్ నిరసన
- ఇంధనం సమస్యగా మారనుంది
- లోపభూయిష్ఠమైన ఇంధన విధానమే సమస్య
- నామ్ నరేందర్, కామ్ సరెండర్ నినాదాలు

ఇంధన భద్రత విషయంలో కేంద్రం రాజీ పడిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత తలెత్తిం దంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో పార్లమె ంటు ఆవరణలో వి పక్షాలు గురువారంనాడు నిరస నకు దిగాయి. రాహుల్ గాంధీ ఈ నిరసనలో పాల్గొంటూ... సమస్య సంక్షోభంగా మారకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రం పైనే ఉందని అన్నారు. 'విదేశాంగ విధానాన్ని ప్రభుత్వం మార్చుకోవాల్సి అవసరం ఉంది.

వార్త 2లో

గ్యాస్ సంక్షోభం.. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్యాస్ సంక్షోభం ముదురుతోంది. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్ అవుతున్నాయని ఆయిల్ కంపెనీల నిర్వాహకులు చెబుతున్నారు. ఇండేన్ గ్యాస్ ఐవీఆర్ఎస్), వాట్సా ప్‌లు బుకింగ్ పని చేయడం లేదు. అప్పుడప్పుడు భారత్, గ్యాస్ ఐవీఆ ర్ఎస్(వాట్సాప్ బుకింగ్‌లు పని చే యట్లేదు. దీనితో గ్యాస్ డీలర్లు వద్దకు వినియోగదారులు పరుగులు తీస్తున్నారు.

వార్త 2లో

ట్రంప్‌నకు.. మోదీ ఎందుకు భయపడుతున్నారు: ఎంపీ చామల

తెలంగాణ స్పీకర్ నిర్ణయమే ఫైనల్..

పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ము గించింది. పార్టీ ఫిరా యింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ నేడు విచారణకు రాగా విచారణ కొనసాగిం చాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం నేడు తుది తీర్పు వెలువరించింది ఉన్నత న్యాయస్థానం.

వార్త 2లో

యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీనర సింహస్వామి వారిని దర్శించుకున్న గవర్నర్

యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

వార్త 2లో

ఢిల్లీ మద్యం కేసు..

కవితకు సీబీఐ నోటీసులు

2

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు సీబీఐ అధికారులు ఈరోజు (గురువారం) నోటీసులు జారీ చేశారు. కవితతో పాటు అరుణ్ రామచంద్ర, అభిషేక్ బోయిన్‌పల్లి, శరత్ రెడ్డి, మాజీ ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డిలకు ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి నోటీసులు జారీ చేశారు.

గ్యాస్ కొరత.. పరిస్థితి చేయి దాటి

పోకుండా ఉండేందుకే: మంత్రి ఉత్తమ్

తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు.

వార్త 2లో

2 లో..

అప్పులతో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు: రామచందర్ రావు

తప్పుడు విదేశాంగ విధానం వల్లే ఎల్పీజీ కొరత..

పార్లమెంటు ఆవరణలో రాహుల్ నిరసన

ఇంధనం సమస్యగా మారనుంది

లోపభూయిష్ఠమైన ఇంధన విధానమే సమస్య

నామ్ నరేందర్, కామ్ సరెండర్ నినాదాలు

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇంధన భద్రత విషయంలో కేంద్రం రాజీ పడిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత తలెత్తిందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో పార్లమెంటు ఆవరణలో వి పక్షాలు గురువారంనాడు నిరసనకు దిగాయి. రాహుల్ గాంధీ ఈ నిరసనలో పాల్గొంటూ... సమస్య సంక్షోభంగా మారకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రం పైనే ఉందని అన్నారు. 'విదేశాంగ విధానాన్ని ప్రభుత్వం మార్చుకోవాల్సి అవసరం ఉంది. గ్యాస్, పెట్రోల్ సమస్యగా మారబోతున్నాయి. ఇంధనం సమస్యగా మారనుంది. దీనికంతటికీ ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీపడటమే కారణం. లోపభూయిష్ఠమైన ఇంధన విధానమే సమస్యను తెచ్చిపెట్టింది' అని రాహుల్ గాంధీ విమర్శించారు. సమస్య సత్వర పరిష్కారానికి ప్రధానమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని, తగిన సన్నాహకాలు చేయకుంటే కోట్లాది మంది ప్రజలు ఇక్కట్ల పాలవుతారని అన్నారు. ఈ సందర్భంగా సహచర ఎంపీలతో కలిసి ఛాయ్‌లో బిస్కెట్లు ముంచుకుంటూ రాహుల్ తిన్నారు. గ్యాస్ సంక్షోభం కారణంగా ఛాయ్, బిస్కెట్లతో సరిపెట్టుకోవాల్సి వస్తోందని నిరసన తెలిపారు.

నామ్ నరేందర్, కామ్ సరెండర్ నినాదాలు

పార్లమెంటు మకర ద్వారం వద్ద విపక్షాలు జరిపిన నిరసనలో కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ తదితర పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్', 'మోదీ జీ, ఎల్పీజీ' అంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఇటుకలతో ఏర్పాటు చేసిన వంట పొయ్యిలతో ప్రియాంక గాంధీ తదితర మహిళా ఎంపీలు నిరసనలో పాల్గొన్నారు. పశ్చిమాసియాలో తలెత్తిన సంక్షోభం, భారత్‌పై పడుతున్న ప్రభావంపై పూర్తి స్థాయి చర్చ జరగాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే.. హాలీవుడ్ వచ్చినట్లే

తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పా

తెలంగాణకు ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలు

తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ

సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నా మని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఈరోజు (గురువారం) ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ శ్రీ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఒళీణజ) చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

చిత్రరంగంలో అనేక మార్పులు..

తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్ఆంఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ స్పీకర్ నిర్ణయమే ఫైనల్..

పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ నేడు విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం నేడు తుది తీర్పు వెలువరించింది ఉన్నత న్యాయస్థానం. ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసా గించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడిం చింది.స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశి ంచింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అంద జేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్టైంది.

గ్యాస్ సంక్షోభం.. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్

అమరావతి,అన్వేషనేత్రం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్యాస్ సంక్షోభం ముదురుతోంది. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్ అవుతున్నాయని ఆయిల్ కంపెనీల నిర్వాహకులు చెబుతున్నారు. ఇండేన్ గ్యాస్ ఐవీఆర్ఎస్), వాట్సాప్‌లు బుకింగ్ పని చేయడం లేదు. అప్పుడప్పుడు భారత్, హ్రూ గ్యాస్ ఐవీఆర్ఎస్(, వాట్సాప్ (ఔష్టఘ్‌రాాజూజూ) బుకింగ్‌లు పని చేయట్లేదు. దీనితో గ్యాస్ డీలర్ల వద్దకు వినియోగదారులు పరుగులు తీస్తున్నారు. ఏపీలో కోటి 55 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. బ్యాక్ లాగ్ తగ్గించుకునేందుకు ఆయిల్ కంపెనీలు ఇలా చేస్తున్నాయని వినియోగదారులు తెలిపారు. వినియోగదారుల మొబైల్‌కు ఓటీపీ వస్తేనే డెలివరీ ఇవ్వాలని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లపై ఆయా కంపెనీలు ఆంక్షలు విధించాయి. గ్యాస్ దుర్వినియోగం గాకుండా వినియోగదారుల మొబైల్ నుంచి ఓటీపీ తీసుకుంటున్నామని ఆయిల్ కంపెనీల అధికారులు చెబుతున్నారు. రోజు వారి బుకింగ్‌ల కంటే నిన్న(బుధవారం) ఒక్కరోజే మూడు రెట్లు అధికంగా బుకింగ్‌లు జరిగాయని ప్రభుత్వ అధికారులు తెలిపారు. గృహ అవసరాలకు ఎలాంటి గ్యాస్ కొరత లేదని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ప్యానిక్ బుకింగ్‌తోనే ఈ సమస్య వస్తోందని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలోనే కమర్షియల్ సిలెండర్‌ల సరఫరాను సగానికి పైగా ఆయిల్ కంపెనీలు తగ్గించాయి. హాస్టల్స్, ఆస్పత్రుల వంటి అత్యవసర సర్వీసులకే ఇవ్వాలని ఆయిల్ కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను తాము అమలు చేస్తున్నామని కంపెనీలు చెబుతున్నాయి.

ఢిల్లీ మద్యం కేసు.. కవితకు సీబీఐ నోటీసులు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు సీబీఐ అధికారులు ఈరోజు (గురువారం) నోటీసులు జారీ చేశారు. కవితతో పాటు అరుణ్ రామచంద్ర, అభిషేక్ బోయిన్‌పల్లి, శరత్ రెడ్డి, మాజీ ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డిలకు ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఇదే కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కవితకు క్లీన్‌చిట్ ఇచ్చినప్పటికీ, ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైకోర్టులో పిటిషన్ దాఖలైన నేపథ్యంలోనే సీబీఐ అధికారులు మళ్లీ రంగంలోకి దిగడం గమనార్హం. కవిత అనారోగ్యంతో ఉండటంతో ఆమె భర్త అనిల్‌కి నోటీసులు అందజేశారు. ఈ నెల 16వ తేదీన ఢిల్లీ హైకోర్టులో విచారణ ఉందని సీబీఐ అధికారులు తెలిపారు. ఇప్పటికే ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ హైకో ర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ నోటీసులపై కవిత అనుచరులు తీవ్రంగా స్పందించారు. ఒకసారి కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చిన తర్వాత మళ్లీ నోటీసులు ఇవ్వడం కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపించారు. చట్టంపై తమకు గౌరవం ఉందని, నిజం గెలుస్తుందని కవిత మొదటి నుంచి చెబుతున్నారని అన్నారు. ఈ నోటీసులకు కూడా చట్టబద్ధంగానే సమాధానం ఇస్తామని కవిత అనుచరులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేసు ఢిల్లీ హైకోర్టు పరిధిలో ఉన్నందున, మార్చి 16వ తేదీన జరిగే తదుపరి విచారణ అత్యంత కీలకం కానుంది. క్లీన్‌చిట్ నిలబడుతుందా లేదా మళ్లీ విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందా అనేది వేచి చూడాలి.

యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న గవర్నర్

యాదాద్రి,

యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి వారిని, అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాం తాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధ వారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసి ందే. సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్యాస్ కొరత.. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకే: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం.. సరఫరా ఏ మేరకు ఉంది. గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయా లపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.మరో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

ట్రంప్‌నకు.. మోదీ ఎందుకు భయపడుతున్నారు: ఎంపీ చామల

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ఎల్పీజీ సిలిండర్ ధరల పెరుగుదల, కొరతపై పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద ఇండియా కూటమి ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. కట్టెల పొయ్యిలు, వంట పాత్రలు, ఎల్పీజీ సిలిండర్ల పోస్టర్లతో నిరసనకు దిగారు. విపక్షాల ఆందోళనలో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ఇండియా కూటమి ఎంపీలు పాల్గొన్నారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి (ప్రీ జష్టుఝిశ్రీఖ ఖఱఖీఖఱ ఖబఝిఖీ =వఎఎం) పాల్గొని ప్రసంగించారు. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరతపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పశ్చిమాసియా దేశాల్లో జరుగుతున్న యుద్ధంపై పార్లమెంట్‌లో ఎందుకు చర్చించడం లేదని నిలదీశారు.

ఎల్పీజీ సమస్యను పరిష్కరించాలి..

ఎల్పీజీ సమస్యను కేంద్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. 18వ లోక్‌సభలో కేంద్రప్రభుత్వం వాస్తవాలు మాట్లాడనీయడం లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం మోదీ ప్రభుత్వ అజెండాగా మారిందని ఆగ్రహించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడే మాటలను నరేంద్రమోదీ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ట్రంప్ చర్యలను మోదీ ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ట్రంప్‌నకు మోదీ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ పరిస్థితులు, ప్రభావంపై ప్రధాని నరేంద్రమోదీ పార్లమెంట్‌లో మాట్లాడాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

అప్పులతో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు: రామచందర్ రావు

హైదరాబాద్:

ఇస్తున్న రైతు భరోసా నిధులను సమయానికి ఇవ్వడం లేదని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. యాసంగి పంట రైతు భరోసా రాక రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డికు రామచందర్ రావు బహిరంగ లేఖ రాశారు. రైతు భరోసాను రూ.15 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, రైతు భరోసాను పెంచకుండానే రూ.12 వేలకే పరిమితం చేశారని విమర్శించారు. ప్రాజెక్టుల నీళ్లు కాల్వలకు రాక పంటలు ఎండిపోతున్నాయని, అప్పులతో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో విద్యార్థులకు ఇబ్బంది తప్పట్లేదని, ప్రభుత్వ దవాఖానాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత మాజీ సిఎం కెసిఆర్ ప్రజల సమస్యలపై మాట్లాడే బాధ్యతను విస్మరించారని రామచందర్ రావు పేర్కొన్నారు.

కెసిఆర్, హరీశ్‌రావుపై ఇప్పటికే దుష్ప్రచారం చేశారు..: న్యాయవాది

హైదరాబాద్:



కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ.. మాజీ సిఎం కెసిఆర్, హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్‌కె జోషి పిటిషన్లు దాఖలు చేశారు. కెసిఆర్, హరీశ్‌రావు తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఇప్పటికే ప్రభుత్వం, కమిషన్ తరఫున వాదనలు పూర్తయ్యాయి. కెసిఆర్, హరీశ్‌రావును ఇబ్బంది పెట్టేందుకే కమిషన్ వేశారని న్యాయవాది శేషాద్రినాయుడు వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగా వీరిద్దరిని లక్ష్యంగా చేసుకున్నారని పేర్కొన్నారు. ఇద్దరిపైనా ఇప్పటికే దుష్ప్రచారం చేశారని తెలిపారు.

ఈరోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ గారి ఆధ్వర్యంలో కొత్తపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1 వ తరగతి నుండి 5 వ తరగతి (ఉప్పల్ మండలం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా) లోని విద్యార్థులను కలవడం జరిగింది పాఠశాలలోని పిల్లలకి మధ్యాహ్నం భోజనం ఏ విధంగా పెడుతున్నారు పిల్లలకి స్కూల్లో అన్ని వసతులు ఎలా ఉన్నాయో అన్ని తెలుసుకోవడానికి ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకి వెళ్లి స్కూల్లోని టీచర్లను మరియు స్కూల్లో పనిచేసే ఆయములను మధ్యాహ్నం భోజనం పెట్టి ఆయమ్మలను అడిగి అదే విధంగా ఆ పిల్లలకు పెట్టే భోజనం మేము పిల్లలతో కలిసి భోజనం తినడం జరిగింది మండల పరిషత్ పాఠశాలలోని పిల్లలందరూ కూడా స్కూల్లో టీచర్స్ మరియు ఫుడ్ స్కూల్లోని టాయిలెట్స్ అన్ని కూడా మంచిగా ఉన్నాయని ఏ ఇబ్బందులు కూడా లేవని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి, కాంగ్రెస్ సేవల రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రసన్న గౌడ్ ,రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ దివ్య, ఎల్బీనగర్ డివిజన్ రాధిక ,పాల్గొనడం జరిగింది.

పిల్లల బాగోగులు

అన్వేషణేత్రం ప్రతినిధి

ఈరోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి ఆధ్వర్యంలో కొత్తపేటలోని (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలి 5 వ తరగతి నుండి 10 తరగతిలిఉప్పల్ మండలం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా) లోని స్కూల్లో పిల్లలని కలవడం జరిగింది పాఠశాలలోని పిల్లలకి మధ్యాహ్నం భోజనం సమయంలో వెళ్లి భోజనం తిని వారికి ఎలా పెడుతున్నారు తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా స్కూల్లోని పిల్లలకి వసతులు ఎలా ఉన్నాయో అని పరిశీలించడం జరిగింది పాఠశాలలోని పిల్లలందరూ కూడా మాకు ఏ ఇబ్బందులు లేవు మాకు వసతులు అన్ని చక్కగా ఉన్నాయి మాకు భోజనం కూడా మంచిగా పౌష్టిక ఆహారం పెడుతున్నారు మాకు అర్థమయ్యేలా పాటలు బోధిస్తున్నారు టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ కూడా మంచిగా ప్రిపేర్ అవుతున్నాశీ మాకు ఎలాంటి ఇబ్బందులు కూడా ఈ పాఠశాలలో ఇంతవరకు ఎప్పుడూ రాలేదు అని చెప్పడం జరిగింది పాఠశాలలోని టీచర్స్ అందరితో కూడా మాట్లాడటం జరిగింది అలాగే భోజనం పెట్టే ఆయమ్మలని అందరినీ కలిసి పిల్లల బాగోగులు తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సెక్రెటరీ ప్రసన్న గౌడ్ , సేవ తల్లి రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ దివ్య ,ఎల్బీనగర్ డివిజన్ రాధిక పాల్గొనడం జరిగింది.

ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

అన్వేషణేత్రం ప్రతినిధి

ఈ రోజు 12-03-2026 గురువారం సూర్యాపేట స్థానిక 37 వ వార్డులోూxజ సభ్యులు టైగర్ శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ శ్రీ కొప్పుల వేనారెడ్డి గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ పోతు భాస్కర్ గారు మరియు స్టేట్ టూరిజం కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ పటేల్. రమేష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గుడిపాటి. నర్సయ్య గారు మరియు రాష్ట్ర రైతు కమిషన్ మెంబర్ శ్రీ చెవిటి వెంకన్న యాదవ్ గార్ల సూచన మేరకు, సూర్యాపేట మున్సిపల్ ఛైర్మెన్ శ్రీ నివేదితా లక్షాది గారి ఆదేశాల మేరకు,తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 37 వ వార్డు కౌన్సిలర్ శ్రీ బైరు శైలెందర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో వార్డ్ శానిట్టా?సేషన్ మరియు 37 వార్డులో ప్రజల సమస్యలు అడిగి తేలుసుకొని వాటిని దగ్గరుండి మున్సిపల్ సిబ్బంది తోటి పనులు చేపించిన మన 37 వార్డు కౌన్సిలర్ శ్రీ బైరు శైలెందర్ గౌడ్ గారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ స్దవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి. మాణిక్యం నాయకులు నర్సింగ్ కిరణ్, గుణగంటి మహేష్, గుణగంటి నాగేందర్, బూర సత్యనారాయణ వార్డ్ ఆఫీసర్ లావణ్య, మునిసిపల్ సిబ్బంది37 వ వార్డు ప్రజలు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడిగా నన్ను ప్రతిపాదించి, నా నియామకానికి కారకులైన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(xజీఖ) జాతీయ నాయకత్వానికి, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఖటెజీ) రాష్ట్ర కార్యవర్గానికి, ప్రత్యేకంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గతం మాదిరిగానే అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందేలా యూనియన్ గొంతుకగా కృషి చేస్తానని భరోసా ఇస్తున్నాను....



GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF INFORMATION AND PUBLIC RELATIONS :: HYDERABAD

Proceedings No. 8677/HR/2025 Date: 06.03.2026

Present : Sri Ch. Priyanka, I.A.S.
Spl. Commissioner,
Information and Public Relations Dept.,
Hyderabad.

Sub:- I&PR Dept.,- State Media Accreditation Committee - Associating representatives of Journalists unions / Press Club - Orders - Reg.

Ref: 1. G.O. No. No. 232, GA (I&PR) Department, dt. 27.12.2025
2. G.O. Rt. No. 103, GA (I&PR) Department, dt. 24.01.2026.
3. G.O. Rt. NO. 229 GA (I&PR) Department, dt. 12.02.2026.
4. Lr. From the General Secretary, Telangana State Union of Working Journalists, dt. 17.02.2026.
5. Lr. From the President, Telangana Union of Working Journalists, dt. 29.12.2025
6. Lr. From the President, Telangana Working Journalists Federation, dt. 20.02.2026.
7. Lr. From the President, Telangana Journalists Association, dt. 21.02.2026.
8. Lr. From the President, Press Club, Hyderabad, dt. 14.02.2026.

ORDER:

The Government vide G.O. at reference 3rd cited has nominated the following 8 unions giving representation to their union as member in the SMAC. Also the government vide G.O. at reference 2nd cited added the following category in Rule 3 (1) (e) after category (g) i.e. (h) The representative of the Press Club, Hyderabad. Accordingly, the journalists unions vide references 4th to 8th cited has furnished the names of their representatives to be nominated as members.

In exercise of the powers delegated, the proposals vide 4th to 8th cited sent by the journalists unions / press club members in the SMAC as shown below.

1. Telangana State Union of Working Journalists (TUWJ) - Sri K. Virahat Ali
2. Telangana Union of Working Journalists (TUWJ) - Sri A. Maruthi Sagar
3. Telangana Working Journalist Federation (TWJF) - Pending
4. Telangana Journalists Association (TJA) - Sri Bijigiri Srinivas
5. The representative of the Press Club, Hyderabad - Ramesh Vankuppala

Sd/- Ch. Priyanka
Spl. Commissioner

To
The President, Telangana State Union of Working Journalists (TUWJ)
The President, Telangana Union of Working Journalists (TUWJ)
The President, Telangana Working Journalists Federation (TWJF)
The President, Telangana Journalists Association (TJA)
The Press Club, Hyderabad.
All the Concerned individuals.

ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు పై అవగాహన

అన్వేషణేత్రం ప్రతినిధి

నల్లగొండ జిల్లా జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు పై అవగాహన కల్పించేందుకు పట్టణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల శిక్షణ కార్యక్రమం జరిగింది..ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లుఉభవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు హాజరై మేయర్లు,డిప్యూటీ మేయర్లు,మున్సిపల్ చైర్పర్సన్లు,వైస్ చైర్పర్సన్లు,కార్పొరేటర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులకు మార్గనిర్దేశనం చేశారు..ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు..పట్టణాల అభివృద్ధి,మౌలిక వసతుల విస్తరణ మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు..

ఈరోజు హైదరాబాద్ గాంధీ భవన్లో ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ బాధ్యులుగా మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ గౌరవ. శ్రీ లికవ్వంపల్లి సత్యనారాయణ గారు పదవి ప్రమాణ స్వీకారోత్సవ

కార్యక్రమానికి హాజరై, కవ్వంపల్లిసత్యనారాయణ గారిని ఘనంగా సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ంఎ కార్పొరేషన్ చైర్మన్, ఏఐసీసీ రాజ సెల్ జాతీయ కో - ఆర్డినేటర్ లినాగరిగారి ప్రీతంలి గారు, టీపీసీసీ ంఎ రాష్ట్ర కమిటీ వైస్- చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, టీపీసీసీ రాజ/ూ అట్రాసిటీ రాష్ట్ర చైర్మన్, దళితరత్న దబ్బేట రమేష్, టీపీసీసీ రాజ సెల్ రాష్ట్ర కమిటీ కన్వీనర్లు నత్తి కోర్నీల్, అర్షం అశోక్ తదితరులు

రాష్ట్ర అధ్యక్షులుగా పదవి స్వీకారం



అన్వేషణేత్రం ప్రతినిది

ఈరోజు మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా,శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పదవి స్వీకారం చేయడం జరిగింది, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు,టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, రాష్ట్ర మంత్రులు, దళిత మీూా లు, మాజీ ఎస్సి విభాగం అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం అన్న గారు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమని విజయవంతం చేయడం జరిగింది,

మర్యాద పూర్వకంగా ఎంపీ గారికి శాలువా తో సనుమానం చేసిన నందికొండ వైస్ చేర్మెన్

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

అనర్థదాయకం!

సామాన్యులకు ఎంతోకొంత ఊరటగానున్న ఆరోగ్యశ్రీ పథక సేవలను, రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం అనర్థదాయకం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను కలిపి హైబ్రిడ్ మోడ్‌లో యూనివర్సల్ హెల్త్ పాలసీని రూపొందించాలని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో అది జనాన్ని వైద్య ఆరోగ్య సేవలకు దూరం చేయడమే అవుతుంది. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాలకు బీమా కంపెనీ ద్వారా కుటుంబానికి ఏడాదికి రూ.2.5 లక్షల వరకు, ఆపైన ఖర్చయితే ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు కవరేజ్ ఉంటుందన్నది ప్రచారానికి బాగానేవుంటుంది. దారిద్ర్య రేఖకు ఎగువున ఉన్న కుటుంబాలకు ఏడాదికి రూ.2 నుంచి 5లక్షల వరకు బీమా కవరేజ్‌ను అందిస్తామనీ ఇదంతా కలిపి యూనివర్సల్ హెల్త్ కవరేజి అని సర్కారు నమ్మబలుకుతోంది. రాష్ట్ర విభజన అనంతరం 2015-16ల్లో ఎపిఎల్ కుటుంబాలకూ హెల్త్ కవరేజి అని ప్రచారం చేసి ప్రీమియంలు కట్టించుకున్నారేకానీ ప్రజలకు లబ్ధి చేకూరిన దాఖలాల్లేవు. తాజా పథకం ద్వారా 3257 రకాల వైద్య సేవలు అందజేస్తారని, ప్రతి రోగికి ఒక క్యూఆర్ కోడ్ ఇచ్చి అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్న అమాత్యుల మాట నీటిమీద రాతగానే మిగిలిపోవచ్చు. రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించగా తొలి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల కళాశాలలో అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వైద్య కళాశాలలు నైపుణ్యానికి, నాణ్యతకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తాయి. ప్రైవేటు యాజమాన్యాలు మెరిట్ పక్కనబెట్టి సంపన్నులకే సీట్లు ఇస్తాయి కనుక పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్యవిద్యకు దూరం అవుతారు. వ్యాపార దక్పథం ముందుకు వచ్చి పేదలకు వైద్యం అందుబాటులో లేకుండా పోతుంది. వైద్య ఆరోగ్య రంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండడం సరైనదని అనేక దేశాల్లో నిరూపితమైంది. యుకె, నెదర్‌ల్యాండ్స్ ఇంకొన్ని స్కాండినేవియన్ దేశాల్లో ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నడుస్తోంది.

ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే! ప్రభుత్వ వైద్యం బలపడి ఉచితంగా అందిస్తేనే అది సాధ్యమవుతుంది. ప్రైవేట్ ఇన్సూరెన్సు కంపెనీలు వ్యాపారం చేస్తాయే కానీ సేవ చేయవు. అనర్థదాయకమైన ఈ నిర్ణయాలను ఉపసంహరించుకొని ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ఆరోగ్య సేవలను కొనసాగించాలి. సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజీల్లో ఉన్న రిజర్వేషన్ సీట్లలో సగం సీట్లను లక్షలకు అమ్ముకునే జిఓ 107, 108ని రద్దు చేయాలి. ఇదిలావుండగా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉల్లంఘించి ప్రైవేటు పంప్డ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టుకు అనుమతులిచ్చిన ప్రభుత్వం గురువారంనాటి క్యాబినెట్ సమావేశంలో వాటి సామర్థ్యం పెంచడం, నీటి కేటాయింపులను కూడా చేయడం దారుణం. జలవనరుల శాఖ మార్గదర్శకాలు, లభ్యతకు అనుగుణంగా కేటాయింపులకు ఆమోదం తెలిపామని చెబుతున్నా ఆచరణలో నదుల్లోని నీటిని విద్యుత్ ప్రాజెక్టులే పొందుతాయి కనుక దిగువనున్న ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కడప జిల్లా కొండాపురం మండలంలో చింత గ్రీన్ ఎనర్జీ కొప్పోలు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు ఏకంగా గండికోట రిజర్వాయర్‌ను లోయర్ రిజర్వాయర్‌గా ఉపయోగించడానికి ఆమోదం తెలపడం ప్రమాదకరం. గత వైసిపి ప్రభుత్వ పెద్దలు లంచాలు బొక్కి ఒప్పందాలు చేశారని అమెరికాలో కేసులు వచ్చిన సెకి చేసిన సత్యసాయి జిల్లా ముత్తుకుంట గ్రామంలో రూ.800 కోట్ల ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపడం ద్వారా ఇప్పుడు కూడా గత పాలకుల విధానాలే కొనసాగుతున్నాయని చెప్పడమే అవుతుంది. సామాన్యులకు అందే వైద్య ఆరోగ్య సేవలను వారికి దూరం చేసి అదాని అంబానీ వంటి కార్పొరేట్లకు కాసులు కురిపించే విధానాలను ప్రభుత్వం విడనాడాలి. అటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే రాష్ట్ర ప్రజలకు హాని జరగడమేగాక ప్రభుత్వానికి కూడా రాజకీయంగా చేటు కలగవచ్చు

ఎగుమతిదారులకు ప్రోత్సాహకాలు..!

యుఎస్ టారిఫ్‌ల వేళ కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ :

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. ట్రంప్ టారిఫ్‌లతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలోనే భారత ఎగుమతిదారులకు మద్దతునిచ్చేలా ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టనుందని రిపోర్టులు వస్తోన్నాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తోందనే అక్కసుతో భారత్‌పై ట్రంప్ 50 శాతం టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఈ అధిక టారిఫ్‌ల వల్ల వస్త్రాలు, జౌళి ఉత్పత్తులు, ఆభరణాలు, రత్నాలు, వ్యవసాయ, మత్స్య సంబంధిత ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోన్న నేపథ్యంలో కేంద్రం ప్రోత్సాహక చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా చిన్న ఎగుమతిదారులు ఎదు ర్కొంటున్న ద్రవ్య పరిమితులను పరిష్కరించాలని కేంద్రం యోచన. అదే విధంగా కంపెనీలపై నిర్వహణ భారం తగ్గించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా ఎగుమతులకు సంబంధించిన రంగాల్లో ఉద్యోగ భద్రతను కల్పించడం, ఎగుమతుల కోసం కొత్త మార్కెట్లను అన్వేషణకు మద్దతునిచ్చేలా కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తోందని సమాచారం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా దాదాపు 20 శాతంగా ఉంది.

ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

2.15 శాతం వాటా విక్రయం

బెంగళూరు : ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హోల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

కంపెనీలు జిఎస్‌టి ఫలాలను బదిలీ చేయాలి

ప్రతీ రూపాయి వినియోగదారుడికి చేరాలి

వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్

న్యూఢిల్లీ :

జిఎస్‌టి కౌన్సిల్ తగ్గించిన పన్ను రేట్లను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఆదా అయిన ప్రతీ రూపాయిని వినియోగదారులకు అందించాలన్నారు. అదే విధంగా దేశీయ ఉత్పత్తులకు ఎక్కువ ప్రచారం కల్పించాలని సూచించారు. భారతీయుల కష్టార్జితంతో ఇక్కడి భూమిలో పండిన ఉత్పత్తులకు మద్దతును అందించాలన్నారు. స్వదేశీ ఉత్పత్తులు దేశంలోని ప్రతీ మూలకు చేరినప్పుడు అవి ఆర్థిక విలువతో పాటు దేశ స్వావలంబనను సూచిస్తాయన్నారు. జిఎస్‌టి శ్లాబులను 5, 18 శ్లాబులకు పరిమితం చేస్తూ బుధవారం జిఎస్‌టి కౌన్సిల్ తీర్మాణం చేసిన విషయం తెలిసిందే. కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి పియూష్ గోయల్ తగ్గిన రేట్లను వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలకు, విక్రేతలకు సూచించారు.

రుణాల విస్తరణకు డిమాండ్ : ఎస్‌బిఐ ఛైర్మన్

జిఎస్‌టి కౌన్సిల్ పన్ను రేట్లను 5 శాతం, 12 శాతానికి పరిమితం చేయడం పరోక్ష పన్ను సంస్కరణల్లో ఒక మైలురాయి అని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి అన్నారు. గతంలో 12 శాతం, 18 శాతం పన్ను విధించబడిన గృహోపకరణాలు ఇప్పుడు 5 శాతంలోకి వచ్చాయన్నారు. ఇది తక్కువ ఆదాయం కలిగిన వారికి ఉపశమనం అందిస్తుందన్నారు.. ఎక్కువ వినియోగ శక్తితో, డిమాండ్, రుణ విస్తరణ పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదం చేయనుందని సిఎస్ శెట్టి అన్నారు. బీమా రంగం తక్కువ ప్రీమియంతో మెరుగైన రక్షణ కవరేజీ సహా బీమా వినిమయం విస్తరణకు దోహదం చేయనుందన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జిడిపి వృద్ధికి సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.

నిర్మాణ వ్యయం తగ్గనుంది : అన్‌రాక్

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిలో మార్పులు చేస్తూ తీసుకున్న నిర్ణయం ద్వారా రియల్ ఎస్టేట్‌కు ఊతం లభించనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. నిర్మాణ రంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబులను మార్చడం ద్వారా ముడి సరుకుల వ్యయం తగ్గనుందని అన్‌రాక్ గ్రూప్ ఛైర్మన్ అనుజ్ పూరి పేర్కొన్నారు. సిమెంట్‌పై పన్నులు తగ్గడం ద్వారా నిర్మాణ వ్యయం 3-5 శాతం వరకు తగ్గనుందన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

బిజినెస్..

ప్రభావం చూపని జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు

ముంబయి :

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) శ్లాబుల తగ్గింపు మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థలో ఉన్న బలహీనతలు, అమెరికా టారిఫ్‌ల భయాలు ఇప్పటికీ ఇన్వెస్టర్లను వెంటాడుతున్నాయి. జిఎస్‌టి శ్లాబులను 5, 12 శాతాలకు తగ్గించడం ద్వారా మార్కెట్లు పరుగులు పెడతాయని ప్రభుత్వ వర్గాలు ఊహించినప్పటికీ.. ఆచరణలో భిన్నంగా ట్రేడింగ్ అవుతోన్నాయి. గురువారం, శుక్రవారం సెషన్‌లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు పడిపోతూ చరిత్రలోనే ఎప్పుడూ లేని కనిష్ట స్థాయి 88.27కు దిగజారింది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడంతో వారాంతం సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు మిశ్రమంగా నమోదయ్యాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 7.25 శాతం తగ్గి 80,710.76 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 7 పాయింట్లు పెరిగి 24,641 వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెషన్‌లోనూ సెన్సెక్స్ 150 పాయింట్ల ర్యాలీతో సరిపెట్టుకుంది. వారాంతం సెషన్‌లో బిఎస్ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండిస్ట్రీస్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉండగా.. ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ షేర్లు అధికంగా నష్టపోయాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 0.20 శాతం, స్మాల్ క్యాప్ 0.19 శాతం చొప్పున పెరిగాయి. ఆటో రంగం 1.125 శాతం, లోహ రంగం 0.68 శాతం, మీడియా 0.59 శాతం చొప్పున పెరగ్గా.. ఐటి రంగం ఏకంగా 1.44 శాతం నష్టపోయింది. ఇదే బాటలో ఎఫ్ఎంసిజి 1.42 శాతం, రియాల్టీ 1.16 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ క్షేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట

టీమిండియాకు ఐసీసీ భారీ క్యాష్ ప్రైజ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా విజేగా నిలిచింది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 255 పరుగుల భారీ స్కోర్ చేయగా.. న్యూజిలాండ్ 159 పరుగులకు ఆలౌటైంది. ఈ గెలుపుతో డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడంతో పాటు సొంతగడ్డపై ప్రపంచకప్ గెలిచిన టీమ్‌గా సరికొత్త చరిత్ర సృష్టించింది. టీమిండియాకు ఇది మూడో టీ20 ప్రపంచకప్ కావడం విశేషం. విశ్వవిజేతగా నిలిచిన టీమిండియాకు ఐసీసీ భారీ క్యాష్ ప్రైజ్ అందజేయనుంది. ఈ టోర్నీ కోసం ఐసీసీ మొత్తం 13.5 మిలియన్ డాలర్ల(రూ.120 కోట్ల) ప్రైజ్‌మనీ ప్రకటించింది. ఈ ప్రైజ్‌మనీని టోర్నీలో పాల్గొన్న జట్ల స్థానాల ఆధారంగా పంపిణీ చేయనున్నారు.

ఐపిఎల్ తొలి షెడ్యూల్ విడుదల

ముంబై,

క్రికెట్ అభిమానులు ఎప్పుడా అని ఎదురుచూస్తోన్న ఐపీఎల్ 2026 అధికారిక షెడ్యూల్ వచ్చేసింది. మార్చి 28 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. పలు రాష్ట్రాల్లో ఎన్నికల దృష్ట్యా షెడ్యూల్ విడుదల కాస్త ఆలస్యమైంది. కాగా ఎన్నడూ లేని విధంగా సరికొత్తగా ఈ సీజన్‌కు తెరలేవనుంది. ఈసారి రెండు దశల్లో ఈ టోర్నీని నిర్వహించనున్నారు. ప్రస్తుతానికి 20 మ్యాచ్‌లకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు. ఏప్రిల్ 12 వరకు ఇవి కొనసాగనున్నాయి. తొలి మ్యాచులో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్

తలపడనున్నాయి. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. 29న ముంబయి ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్; 30న రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్; 31న పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్; ఏప్రిల్ 1న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, దిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత పూర్తి షెడ్యూల్ విడుదల చేస్తారని సమాచారం.

తిలక్ వర్మకు తెలంగాణ సర్కార్ బంపర్ ఆఫర్!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో సరికొత్త చరిత్రను లిఖించింది. డిఫెండ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడంతో పాటు సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా చరిత్రకెక్కింది. అహ్మదాబాద్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్ పోరులో బ్యాట్‌తో పరుగుల వరద పారించి, బంతితో అలవోకగా న్యూజిలాండ్‌ను పడగొట్టేసిన సూర్యకుమార్ బృందం విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయం నేపథ్యంలో భారత ఆటగాళ్లపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కూడా మరికాసేపట్లో భారీ నజరానాను ప్రకటించనుంది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, క్రికెట్ అసోసియేషన్స్ కూడా తమ ఆటగాళ్లపై కనకవర్షం కురిపించనున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణకు చెందిన స్టార్ బ్యాటర్ తిలక్ వర్మకు కూడా కాంగ్రెస్ సర్కార్ నుంచి భారీ బహుమతి లభించనున్నట్లు క్రీడా వర్గాల్లో వార్తలు షికారు చేస్తున్నాయి. హైదరాబాద్ నుంచి టీ20 ప్రపంచకప్ విజయంలో భాగమైన తిలక్ వర్మ, సిరాజ్‌లను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా సన్మానించనున్నట్లు తెలుస్తోంది. సిరాజ్‌కు గతంలోనే భారీ రివార్డ్ ప్రకటించిన నేపథ్యంలో తిలక్ వర్మకు ఈ సారి భారీ నజరానాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి ఈ విషయాలు అధికారికంగా వెల్లడి కాకపోయినా.. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రపంచకప్ గెలిచిన తిలక్ వర్మ, సిరాజ్ ప్రస్తుతం జట్టుతో అహ్మదాబాద్‌లోనే ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని భారత జట్టు కలిసే అవకాశం ఉంది. ఆ తర్వాత బీసీసీఐ నిర్వహించే విజయోత్సవ వేడుకల్లో జట్టు పాల్గొననుంది. బుధవారం లేదా గురువారం తిలక్ వర్మ, సిరాజ్ హైదరాబాద్ చేరుకునే అవకాశం ఉంది. తెలంగాణ సర్కార్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించేందుకు హెచ్‌సీఏ సిద్ధమైంది. అసాధారణ ప్రదర్శనతో తెలంగాణ గర్వపడేలా చేసిన తిలక్ వర్మ, మహమ్మద్ సిరాజ్‌లను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సన్మానించే అవకాశం ఉంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ క్షేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

సూపర్ మ్యాన్ తరహా

స్టోరీతో అల్లు అర్జున్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ – మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ కలయికలో సినిమా ఎప్పట్నుంచో ప్రచారంలో ఉంది. సూపర్‌మ్యాన్ తరహా కథతో సినిమా తెరకెక్కే అవకాశం ఉన్నట్టు కూడా పరిశ్రమలో చర్చ సాగింది. అయితే అల్లు అర్జున్ వరుసగా తమిళ దర్శకుడు అట్లీ, లోకేశ్ కనగరాజ్‌లతో సినిమాలకు పచ్చజెండా ఊపడంతో, బసిల్ జోసెఫ్‌తో సినిమా గురించి చర్చకు బ్రేక్ పడింది. ఇటీవల జరిగిన అల్లు శిరీష్ పెళ్లి వేడుకకు బసిల్ జోసెఫ్ హాజరు కావడంతో మరోసారి ఆయన, అల్లు అర్జున్ కలయికలో సినిమా తెరపైకొచ్చింది. ఇద్దరూ కలిసి సినిమా చేయడం ఖాయమనే సంకేతాలు వచ్చినట్టైంది. బసిల్ జోసెఫ్ మలయాళంలో కథానాయకుడిగా నటిస్తూనే, దర్శకుడిగా పలు విజయాల్ని అందుకున్నారు.

ది ప్యారడైజ్‌లో ఆయా షేర్ సాంగ్ పాపులర్

మూవీలో నాని నేపథ్యంపై కాసర్ల ఫీలర్

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతానికి 'ది పారడైజ్' అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమాను ఒక పూర్తిస్థాయి రా అండ్ రస్టిక్ సినిమాగా రూపొందిస్తున్నారు మేకర్స్. నాని కెరీర్‌లోనే మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ ఊహించని విధంగా ఈ సినిమాలో ఒక రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగా వర్కవుట్ అయింది, ప్రేక్షకులలో అంచనాలు రేకెత్తించింది. ఇక తాజాగా రిలీజ్ అయిన 'ఆయా షేర్' సాంగ్ బాగా ప్రేక్షకులలోకి వెళ్ళింది. ముఖ్యంగా సాంగ్ భిన్నంగా ఉండడంతో, ఈ సాంగ్ వినేందుకు శ్రోతలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. పంచుకున్నారు.

సల్మాన్‌కు జోడీగా నయనతార

దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'ఎన్‌బికె 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార.

ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదల ఊనుంది.

ఈరోజు హైదరాబాద్ గాంధి భవన్ లో జరిగిన రాజ డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ప్రమాణ స్వీకార కార్యక్రమం లో నకిరేకల్ అభివృద్ధి ప్రధాత అన్న శ్రీ వేముల వీరేశం గారితో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ దళిత రాష్ట్ర నాయకులు పోకల దేవదాసు గారు..కౌన్సిలర్ కుక్కల మోహన్,దేశపాక రాజేష్, పోకల యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక

నల్గొండ జిల్లా :-అన్వేషణేత్రం ప్రతినిధి

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్గొండలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాల అమలు పై అవగాహన కల్పించుటకు పట్టణ మరియు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ఆర్ ఉ బీ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారుఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారు, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ గారు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ నియోజకవర్గం :-అన్వేషణేత్రం ప్రతినిధి

చిట్యాల మండలం సర్పంచ్ ఫోరం ల అధ్యక్షులు, పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాటం వెంకన్న గారి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

నూతన వధూవరులను ఆశీర్వదించారు.

-అన్వేషణేత్రం ప్రతినిధి

పాలకుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబ సభ్యుల వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు నూతన వధూవరులను ఆశీర్వదించారు..ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే గారు వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారికి అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ మంత్రి వర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ గారు, నకిరేకల్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం

హైదరాబాద్ :-అన్వేషణేత్రం ప్రతినిధి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ప్రాజజ) ఎస్సీ విభాగ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కవ్వంపల్లి సత్యనారాయణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ మంత్రి వర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ గారు, నకిరేకల్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన సమర్థవంతంగా పని చేయాలని ఆకాంక్షించారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతి కోసం ఆయన నాయకత్వంలో మరింత మంచి కార్యక్రమాలు అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలివ్వాలి

నేరేడుచర్ల:-మార్చి 12 అన్వేష నేత్రం

ఖమ్మం భూధాన్ బాధితులకు హైదరాబాద్ వరంగల్ రంగారెడ్డి జిల్లాలో గుడిసెలు వేసుకున్నవారికి పట్టాలివ్వాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సిపిఐ ముఖ్యులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు చూస్తుంటే కొంత తడపడుతున్నట్టుగా కనిపిస్తోందని, ఇప్పటికే ఒక దఫా రైతు బంధు ఎగనామం పెట్టారని మళ్ళీ రెండోసారి కూడా ఎగ నామం పెడుతున్నట్టుగా అనుమానాలు గోచరిస్తున్నాయని, మున్సిపల్ ఎన్నికలు ముగిసిన మరుక్షణమే రైతు భరోసా జమ చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించి నెల రోజులు కావస్తున్నా ఈనాటికి ఒక్క రూపాయి కూడా రైతుల ఖాతాలో జమ కాలేకపోవడం వల్లే ఈ అనుమానాలు గోచరిస్తున్నాయి ఆయన అనుమానం వ్యక్తం చేశారు అసలు రైతు భరోసా వేస్తారా లేదా ప్రభుత్వ స్పష్టం చేయాలని అలాగే యూరియా యాప్ వల్ల తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రైతు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి గారి స్వగ్రామంలో కూడా రైతులు అలవిగాని బాధలు అనుభవిస్తున్న విషయాన్ని ఆయన గమనించలేదా అని కళ్ళు మూసుకొని పరిపాలన కొనసాగిస్తున్నారా ఆయన ప్రశ్నించారు ఒకటి రెండు పత్రికలు బాకా ఊదినంత మాత్రాన ప్రభుత్వానికి ఒరిగింది ఏమీ లేదని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై వ్యతిరేకత ప్రారంభమైందని ముఖ్యంగా దేశానికి వెన్నుముకైన రైతులను ఇబ్బంది పెట్టడం సరి కాదని ఆయన హితవు పలికారు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కేంద్రాల్లో ఇందిరమ్మ ఇల్లు కేటాయించి గత ప్రభుత్వ కంటే మెరుగైన పనితీరు కల్పించకపోతే నేటి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని ఆయన జోష్యం పలికారు ఆయన వెంట తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్-ూా లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ దోమకొండ మనోజ్ ఉన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

ముగ్గురు అరెస్టు ఇద్దరు పరారీలో

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నేరేడుచర్లఎ రవీందర్

నేరేడుచర్ల, మార్చి 12అన్వేషనేత్రం

నేరేడుచర్ల మండలం చింతకుంట్ల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన అందర్ బహార్ పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే నేరేడుచర్ల ఎస్సై ఎ. రవీందర్ తన సిబ్బందితో దాడి చేసి నల్లమేకల శంకర్, చిమ్మట మల్లయ్య, కత్తి భాస్కర్ రెడ్డి లను పట్టుబడి చేసి వారి వద్ద నుండి 52 పేకాలు, రూ.22, 3, 00 నగదు, 3 సెల్ ఫోన్లు, 2 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నామని, ఇట్టే శంకర్, మాతంగి మహేష్ లు పరారీలో ఉన్నార ని ఎస్సై చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా వారియర్ కి జన్మదిన శుభాకాంక్షలు.

నేరేడుచర్ల : మార్చి12 అన్వేషనేత్రం

ఉమ్మడి నల్లగొండ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్ జన్మదిన వేడుకలు హుజూర్ నగర్ నియోజకవర్గం, నేరేడుచర్ల పట్టణ పార్టీ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు విరివిగా...ప్రజలకు అందించే ప్రక్రియలో సోషల్ మీడియా వారియర్స్ ని భాగస్వామ్యం చేస్తూ, తనదైన శైలిలో ముందుకు కొనసాగుతున్నందుకు సేవలను గుర్తించి నేటి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఇదే సందర్భంగా...ఈరోజు హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు., టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ.గెల్లి శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో.. పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరియు హైదరాబాదులోని గచ్చిబౌలి, రాయదుర్గం లోని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ దినేష్ చౌదరి అన్న కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి , దినేష్ చౌదరి ఆశీస్సులు పొందినట్లు..మునుముందు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. బి ఆర్ ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున మరియు మాజీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు లావుడ్య శ్రీను నాయక్,

మండల బి ఆర్ ఎస్ సోషల్ మీడియా సభ్యులు నందిపాటి సోమయ్య చిన్నపంగు పుల్లయ్య అమరవరపు రవి, మిడతపల్లి శీను, పోలగాని భరత్ కుమార్ గౌడ్, కొత్త నాగయ్య, మాతంగి శ్రీను, పగిడి బాలరాజు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ మలిదశ ఉద్యమకారులకి తగిన గుర్తింపు ఇవ్వండి

నేరేడుచర్ల: -మార్చ్ 12 అన్వేషనేత్రం

తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన మిలియన్ మార్చి సంఘటన మార్చి 10 నాటికి 15 ఏళ్లు పూర్తయ్యాయని, కానీ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వాలు గుర్తించడం లేదని మలిదశ ఉద్యమకారుడు గోపగాని మారయ్య గౌడ్ అన్నారు గురువారం నాడు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల గుండెల్లో జ్వాలలు రగిలించిన ఘట్టం మిలియన్ మార్చి అని,ఆనాటి రోజులను గుర్తు చేసుకుని తెలంగాణ ఉద్యమ సారధి కే చంద్రశేఖర్ రావు సాధ్యంలో నాటి నాయకులు నేటి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో వారు పిలుపు ఇవ్వడంతో లక్షల మంది తెలంగాణ ఉద్యమకారులు సాగర తీరానికి తరలివచ్చి మిలియన్ మార్చి సంఘటన చరిత్ర సృష్టించింది అన్నారు. నాటి పాలకుల నిర్బంధాలు అరెస్టులు అడ్డంకులు ఎంతవరకు వెనక్కి తగ్గకుండా తెలంగాణ కోసం పోరాడిన వారు నిజమైన తెలంగాణ ఉద్యమకారులని, ఆ మహా పోరాటంలో నేరేడుచర్ల మండలం నుండి నేను ఒక భాగస్వామి నై నాతోపాటు మండల పరిధిలోని ఎంతోమంది తెలంగాణ మలిదశ ఉద్యమకారులు తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలకు అరెస్టులకు గురికావడం జరిగింది. కానీ స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత వారికి కనీస గౌరవం కానీ ఉపాధి అవకాశాలకు కానీ ఈ ప్రభుత్వాలు కల్పించడం లేదు, నేడు వారి పరిస్థితి రోజు వారి కూలీలుగా కుటుంబ భారమై దీనస్థితిలో జీవనం కొనసాగిస్తున్నారని, కొందరి ఆరోగ్య పరిస్థితి అత్యంత దీనంగా తయారయిందని తెలంగాణ ఉద్యమ సమయంలో వారు చేసిన త్యాగాలను గుర్తించి ఇంతవరకు సహాయం అందించకపోవడం చాలా బాధాకరంగా ఉందని ఆయన వాపోయారు, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎర్రబెల్లి స్వర్ణకు ఘన సన్మానం

-శాలువాతో ఘనంగా సత్కరిస్తున్న నారగోని స్వప్న-మురళీ గౌడ్ దంపతులు

అన్వేషనేత్రం ప్రతినిధి

ఇటీవల తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా ఎన్నికై గురువారం మొట్ట మొదటిసారిగా హన్మకొండ నగరానికి విచ్చేసి..హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జరిగే తన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ఇంటికి వెళ్లి ఆహ్వానిస్తున్న ఎర్రబెల్లి స్వర్ణకు మహిళ కాంగ్రెస్ పార్టీ వరంగల్ నగర అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్ దంపతులు ఘనంగా స్వాగతం పలికి, ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నారగోని స్వప్న-మురళీ గౌడ్ దంపతులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ..పార్టీ అధికారంలో ఉన్న, లేకున్నా కాంగ్రెస్ జెండానే తన ఎజెండాగా భావించి..కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని తన భుజస్కందాలపై ఎత్తుకున్న ఓరుగల్లు ముద్దుబిడ్డ..మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అరుదైన గౌరవం ఇచ్చిందని ఆమె కొనియాడారు. ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, శ్రీమాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేష్ గౌడ్, కరాటే ప్రభాకర్ గౌడ్, తోట హరీష్, తోట బాలరాజు, మార్తాంజనేయులు, వెల్దండి లక్ష్మణ్, సదానందం, బస్వరాజు కుమార్, జన్ను శ్యామ్, బిల్లా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాసం

- హిందూ-ముస్లిం సౌభ్రాతృత్వానికి నిదర్శనంగా ఇఫ్తార్ విందు

- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య ఆధ్వర్యంలో 13వ వార్డు భాష నాయక్ తండలోని మసీద్-ఏ-మహమ్మదీయలో ఇఫ్తార్ విందు

సూర్యాపేట, మార్చ్ 12, అన్వేషనేత్రం: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు భాషా నాయక్ తండ, అంజనాపురి కాలనీలోని మసీద్-ఏ-మహమ్మదీయలో ముస్లిం సోదరులకు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్వాయి జానయ్య మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీక అని తెలిపారు. ముస్లింలు రంజాన్ నెలలో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి అల్లాహ్‌కు ప్రార్థనలు చేసి ప్రపంచ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటారని అన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అన్న తారతమ్యాలు లేకుండా అందరూ ఐక్యంగా, సౌహార్దంతో పండుగలను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుడపూరి ప్రభాకర్, జిల్లా సంయుక్త కార్యదర్శి నజీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, మున్సిపల్ చైర్మన్లు, కార్పోరేటర్లు, కార్పొరేషన్ మేయర్లకు శిక్షణ కార్యక్రమం

నేడు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, మున్సిపల్ చైర్మన్లు, కార్పోరేటర్లు, కార్పొరేషన్ మేయర్లకు శిక్షణ కార్యక్రమం

వేట ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ..

అన్వేషనేత్రం ప్రతినిధి

వేట ఫౌండర్ ఉ చైర్మన్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమెన్స్ డే వేడుకలను పాలకుర్తి మండలంలోని శ్రీ సోమేశ్వర్ కల్యాణ మండపంలో పెద్దఎత్తున ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల సాధికారతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, మహిళలు మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా మహిళల ప్రతిభను ప్రోత్సహించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాటలు, నృత్య ప్రదర్శనలు మరియు ఇతర

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు, విద్యార్థినులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలు మరియు విద్యార్థినులకు వేట సంస్థ ఆధ్వర్యంలో మెమోటోలు అందజేసి సత్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని అన్నారు. మహిళలు తమ ప్రతిభను మరింతగా వెలుగులోకి తీసుకువచ్చి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని మహిళలు మరింత అభివృద్ధి చెందాలని సూచించారు..ఈ సందర్భంగా వేట ఫౌండర్ ఉ చైర్మన్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధి కోసం సమాజం మొత్తం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుకోవాలని పేర్కొన్నారు. మహిళల సాధికారత లక్ష్యంగా వేట సంస్థ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు

చేపడతామని చెప్పారు..అనంతరం ఉమెన్ ఎంపవరమెంట్ అసోసియేషన్ (వెట) బ్రోచర్‌ను ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరియు వేట ఫౌండర్ ఉ చైర్మన్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, మహిళల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న మహిళా అధికారులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల ఉత్సాహభరితమైన పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..

ఆర్థిక సహాయం

అన్వేషనేత్రం ప్రతినిధి

ఈరోజు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కుడికాలు కోల్పోయినటువంటి తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్ వాస్తవ్యులు గార కృష్ణ ను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న పెద్దలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట డాక్టర్ యాకయ్య మరియు వారి సోదరులు శ్రీనివాస్ తదితరులు పరామర్శించడం జరిగింది.

శాలువాతో సత్కరించిన ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధారావత్ విమల

అన్వేషనేత్రం ప్రతినిది

ఈరోజు తొర్రూర్ మాజీ సర్పంచ్ 6 వ వార్డ్ కౌన్సిలర్ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీమతి శ్రీ పెదగాని కళావతి సోమన్న దంపతులను శాలువాతో సత్కరించిన ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధారావత్ విమల వారి వెంట దారావతులక్ష్మి , భూక్య ప్రవీణ్, దారావత్ లోకేష్ తదితరులు సత్కరించడం జరిగింది.

నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు

అన్వేషనేత్రం ప్రతినిధి

ఈరోజు అనగా 12/03/2026 రోజున తొర్రూరు పట్టణ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ మంగళపల్లి కళమ్మ, వెంకటమ్మ. యాకయ్య దంపతుల ప్రథమ పుత్రిక భవాని-విజయ్ కుమార్ ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు ఈ కార్యక్రమంలో నాయకులు మంగళపల్లి కృష్ణమూర్తి, పాల శ్రీనివాస్, డాక్టర్ యాకయ్య, యాకయ్య, పాల బుగ్గల చంద్రయ్య మరియు మురళి తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

అన్వేషనేత్రం ప్రతినిది

కొడకండ్ల మండలం చెరువు ముందు తండాలో గురువారం జరిగిన వివాహ వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ గారి అన్న కుమార్తె ధరావత్ సంగీత వివాహం చందూలాల్‌తో జరగగా, సురేష్ నాయక్ గారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

" ప్రజా పాలన-" ప్రగతి ప్రణాళిక "

అన్వేషనేత్రం ప్రతినిధి

వరంగల్ జిల్లా గీసుకొండ: ఈరోజు వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మరియాపురం ఎస్ఎస్ గార్డెన్ లో గురువారం నిర్వహించిన " ప్రజా పాలన-" ప్రగతి ప్రణాళిక " 99 రోజుల కార్యాచరణ పై గ్రామీణ పట్టణ ప్రజాప్రతినిధులఅవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు వరంగల్ జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ శ్రీమతి డాక్టర్ సత్య శారదగారి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.!! ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నర్సంపేట చైర్ పర్సన్ లు, సారంగపాణి,పెండ్యాల లక్ష్మి డిసిసి అంకిత్ కుమార్, డీఎఫ్ఓ, అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి,వైవి గణేష్ జడ్పీ సీఈవో, రామ్ రెడ్డి, డిపిఓ కల్పన ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు..

గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి చిన్నమ్మ (మొగిల్ల మల్లమ్మ) గారు అనారోగ్యంతో మరణించగా, వారి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మల్లమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

మాజీ సర్పంచ్ చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి కొండా సురేఖ

అన్వేషనేత్రం ప్రతినిధి

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ శ్రీ కూసం రాజమౌళి గారు ఇటీవల పరమపదించిన సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు..!! అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి తన ప్రగడ సానుభూతిని తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి శ్రీ కోసం రాజమౌళి గారు చేసిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. గంగాదేవి పల్లి గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండి పోతుందని మంత్రి అన్నారు..!! ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి ఈ దుఃఖ సమయంలో దేవుడు వారికి ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు..!!

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434